క్లుప్తంగా

మద్ది అంజన్నకు ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గుర వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారిని మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి వారికి తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. 108 ప్రదక్షిణలు చేసి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆదాయం రూ.1,34,981 వచ్చినట్లు, 1500 మంది భక్తులు స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరిం చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఆర్వీ చందన తెలిపారు. దూబచర్లకు చెందిన శ్రీరాజ రాజేశ్వరీ భజన మండలి సభ్యులు హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగా రావు పాల్గొన్నారు.

అన్న సమారాధనకు విరాళం


విరాళం అందజేస్తున్న డాక్టర్ దంపతులు

కొయ్యలగూడెం: స్వామి అయ్యప్ప దీక్షా మం దిరంలో నిర్వహిస్తున్న అన్న సమారాధనకు డాక్టర్ కొండముది దిలీప్ కుమార్ శ్యామలా దం పతులు రూ.10 వేలు అందజేశారు. టెంపుల్స్ సెంటర్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో నిత్య అన్న సమారాధన కార్యక్రమంలో భాగం గా విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు.

అభ్యసన సామర్థ్యాలపై అవగాహన ర్యాలీ


పరింపూడిలో అభ్యసన సామర్థ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: అభ్యసన సామర్థ్యాలపై వి ద్యార్థులకు అవగాహన కార్యక్రమం పరింపూ డిలో మంగళవారం నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ ఉన్న త పాఠశాల విద్యార్థులు అభ్యసన సామర్థ్యా లపై అవగాహన కల్పిస్తూ స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎడ్యుకేష నల్ ఆఫీసర్ రామన్నదొర, బాలికోన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ఉమాదేవి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, టి.సరస్వతీదేవి, జయలక్ష్మి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం


శంకుస్థాపన పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం: పోలవరం ఎమ్మెల్యే బాలరాజు మంగళవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శం కు స్థాపన పూజలు, ప్రారంభోత్సవ కార్య క్రమాలు నిర్వహించారు. సుమారు రూ.6 కోట్ల మేర చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వ పనితనానికి నిదర్శనమన్నారు. గవర వరంలో మాజీ సర్పంచ్ ఎస్ఆర్ఆర్ నరసిం హరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భం గా వెంకయ్యపాలెం రోడ్డు అభివృద్ధి చేప ట్టాలని సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని స్థానిక రైతులు ఎస్ఆర్ఆర్ జయబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కోరారు.

వైభవంగా అమ్మవారి రథయాత్ర


బువ్వనపల్లిలో అమ్మవారి ఊరేగింపు రథాన్ని లాగుతున్న భక్తులు

నిడమర్రు: దసరా ముగింపు ఉత్సవాల్లో భాగం గా బువ్వనపల్లి ఉమా మార్కేండేశ్వరస్వామి ఆలయం వద్ద ఉన్న దుర్గామాత రథోత్సవం మంగళవారం కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచిత్ర వేషధారణలు, బుట్టబ ొమ్మలు, డీజే బ్యాండ్‌లతో ఈ రథయాత్ర బువ్వనపల్లి సత్యనారాయణపురం నుంచి గణ పవరం బొబ్బిలి వంతెన వరకూ సందడిగా నిర్వహించారు. అమ్మవారి రథాన్ని లాగేం దుకు అందరూ పోటీ పడ్డారు. ఏర్పాట్లను ఆలయ చైర్మన్ అలుమోలు అంతర్వేది ఆధ్వ ర్యంలో కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

అది బ్యాంకా? ఎంపీడీవో కార్యాలయమా?

- అధికారుల అడ్డగోలు నిర్ణయం
- ప్రజా అవసరాలను పక్కన పెట్టిన నాటి జిల్లా కలెక్టర్
- ప్రస్తుతం అవస్థలు పడుతున్న ప్రజానీకం


యూనియన్ బ్యాంక్‌గా మారిన ఎంపీడీవో కార్యాలయం

వేలేరుపాడు: 2016లో అధికారులు తీసుకున్న అడ్డగోలు నిర్ణయాల వలన అటు ప్రజలు, ఇటు అధికారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రజా అవసరాలను పక్కన పెట్టి నాటి జిల్లా కలె క్టర్ కాటంనేని భాస్కర్ సొంత నిర్ణయం తీసు కున్నారు. ఫలితంగా వేలేరుపాడు మండల అభి వృద్ధి కార్యాలయం యూనియన్ బ్యాంక్‌గా మారిపోయింది. మండల వ్యవస్థలో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న మండల అభివృ ద్ధి (ఎంపీడీఓ)కార్యాలయాన్ని యూనియన్ బ్యాంక్‌గా టీడీపీ ప్రభుత్వంలో అధికారులు మార్చేశారు. దీంతో అది బ్యాంకా లేక ఎంపీడీవో కార్యాలయమా అన్నది ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలోనే బ్యాంక్ ఏర్పాటు చేయకూడదు. ఎందుకంటే మండలం లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఈ కార్యా లయం నుంచే జరగాల్సి ఉంటుంది. మండలం లో 57 వరకు గిరిజన గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా ప్రజలు ఎంపీడీఓ కార్యాలయానికి రావాల్సి ఉంది. 2016 నవంబర్ 4న ఈ కార్యాలయంలో (ఆంధ్రా బ్యాంక్) ప్రస్తుత యూనియన్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. గత ఎనిమిదేళ్ల నుంచి ఎంపీడీవో కార్యా లయంలో అధికారుల కార్యకలాపాలకు ఆటం కం ఏర్పడుతుంది. ప్రజలు పనులపై కార్యాల యానికి వెళ్లాలన్నా బ్యాంక్ ఎప్పుడూ జనంతో కిక్కిరిసిపోయి ఉంటుంది. దీంతో కార్యాలయా నికి వెళ్ల లేక వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. ఎంపీడీ వో కార్యాలయంలో మొత్తం తొమ్మిది గదులు న్నాయి. ఇందులో ఎంపీడీవో, వ్యవసాయ శాఖాధికారి, రికార్డు, పీఆర్ ఏఈ, ఈవోపీఆర్డీ, కంప్యూటర్, సిబ్బంది రూమ్, ఎంపీపీ, జెడ్పీటీసీ సమావేశ మందిరం, తదితర రూములున్నాయి. అయితే వీటిలో పెద్దగా ఉండే సమావేశ మంది రాన్ని (నాటి ఆంధ్రాబ్యాంక్) యూనియన్ బ్యాం క్‌కు అప్పగించారు. ఏవో గది పక్కనే ఏటీఎం కూడా ఏర్పాటు చేశారు. కానీ ఏటీఎం పని చేయడం లేదు. ఈ సమావేశ మందిర కార్యా లయం ప్రారంభంలో ముందు తలుపుల దగ్గరే ఉండటంతో ఎంపీడీవో కార్యాలయానికి పనులకు వెళ్లే ప్రజలకు ఆటంకంగా ఉంది. ఇదిలా ఉంటే ఎంపీడీవో కార్యాలయం వెనుక వైపు కూడా బ్యాంక్‌కు వచ్చే జనంతో నిండి పోతుంది. దీంతో గిరిజన గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

అద్దె లేకుండా ఇచ్చేశారు

2016 నుంచి నేటి వరకు ఎనిమిదేళ్లుగా ఎలాంటి అద్దె లేకుండానే కార్యాలయాన్ని బ్యాంక్‌కు అప్పగిం చారు. నెలకు కనీసం రూ.15 వేల అద్దె వేసుకున్నా ఇప్పటి వరకు సుమారు రూ.14.40 లక్షలు నాటి ఆంధ్రా బ్యాంక్, నేటి యూనియన్ బ్యాంక్‌కు ఆదా అయ్యింది.

ప్రజా ప్రతినిధుల సమావేశాలు ఎక్కడ

ప్రజా ప్రతినిధుల జనరల్ బాడీ, ఇతర ముఖ్య సమావేశాలు నిర్వహించడానికి గదులు లేకుండా పోయాయి. మండల సర్వసభ్య సమావేశం నిర్వ హించే గదిని బ్యాంక్‌కు కేటాయించారు. అదనం గా మరో గది కూడా లేకపోవడంతో ఏ సమావేశం నిర్వహించాలన్నా అధికారులు హైరానా పడుతున్నారు. ప్రతీ మూడు నెలల కోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం ఒక్కోసారి ఎంవో కార్యాలయంలో మరోసారి ఐకేపీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఇరుకు గదుల్లో సమావేశం నిర్వహిస్తూ అధికారులు నానా అవస్థలు పడుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతా



ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండల అభివృద్ధి కార్యాలయంలో యూనియన్ బ్యాంక్‌ను నిర్వహించకూడదు. కానీ 2016లో ఉన్న అప్పటి అధికారులు బ్యాంక్‌కు ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయానికి వచ్చే ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉంది. ప్రజలు బ్యాంక్‌కు వస్తున్నారా లేక పనుల కోసం ఎంపీడీవో కార్యాలయానికి వస్తున్నారా అర్థం కాని పరిస్థితి నెలకొంది. సర్వసభ్య సమావేశం నిర్వహించే గదిలో బ్యాంక్ ఏర్పాటు చేయడం వలన నానా ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బ్యాంక్ ఖాళీ చేయించేందుకు చర్యలు తీసుకుంటాను.

శ్రీహరి ఎంపీడీవో, వేలేరుపాడు

ఎంపీడీఓ ఆఫీసులో బ్యాంకేంటి



ఉన్నతాధికారులు అన్నీ అడ్డ గోలు నిర్ణయాలు తీసుకు న్నారు. ఎక్కడైనా ఎంపీడీవో ఆఫీసులో బ్యాంక్ పెడతారా ? వేరే ప్రైవేట్ అద్దె భవనంలో బ్యాంక్ పెట్టుకోవాలి. జనాన్ని ఇబ్బంది పెట్టడానికే అప్పుడు ఇలా చేశారు. బ్యాంక్ పెట్టడం వలన అసలు ఎండీవో ఆఫీసు కనపడటం లేదు.

కారం దారయ్య, రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షుడు

కార్యాలయంలోకి వెళ్లలేక పోతున్నాం



ఎంపీడీవో కార్యాలయంలోనే యూని యన్ బ్యాంక్ ఉండటం వలన కార్యాల యంలోకి వెళ్లలేకపోతున్నాం. కార్యాల యానికి సమస్యలు విన్నవించడానికి వచ్చే ప్రజలు వెనక్కి వెళ్లిపోవాల్సిన దుస్థి తి. ప్రజా ప్రతినిధులు సర్వసభ్య సమావేశం నిర్వహించాలన్నా సమావేశ మందిరం లేకుండా చేశారు. ఇలా ఎందుకు చేశారో అధికారులకే తెలియాలి.

కట్టి ఉదయ్ కిరణ్, సర్పంచ్ తాట్కూరుగొమ్ము

నేడు జలాశయం నీరు విడుదల

బుట్టాయగూడెం: రైతులు రబీ పంటల సాగుకు వీలుగా నేడు బుట్టాయగూడెం మండలం దొరమా మిడి సమీపంలో ఉన్న గుబ్బల మంగమ్మతల్లి జల్లేరు జలాశయం నుంచి నీరు విడుదల చేయను న్నట్లు మైనర్ ఇరిగేషన్ ఏఈ సురేష్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా నీటిని విడుదల చేస్తామన్నారు. కాగా ఈ జలాశయం కింద సుమారు 4200 ఎకరాల్లో రైతులు రబీలో వరి, మొక్కజొన్న, చెరకు, ప్రత్తి వంటి పంటలు సాగు చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలుకు గోనె సంచులు సిద్ధం


భోగాపురంలో వరి క్షేత్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి ఎండీ హబీబ్ భాషా

భీమడోలు: సార్వా ధాన్యం విక్రయించే విషయం లో రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి ఎండీ హబీబ్ భాషా అన్నారు. గుండుగొలను గ్రామ పంచాయతీ పరిధిలోని భో గాపురంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. భీమడోలు ఏడీఏ పి.ఉషారాజకుమారి, ఏవో ఎస్‌పీవీ ఉషారాణితో కలిసి ఆయన వరి క్షేత్రాల సందర్శన చేశారు. అనంతరం భోగాపురం ఆర్‌బీకే వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా మాట్లాడుతూ సార్వా ధాన్యం విక్రయించుకునేం దుకు రైతులకు నాణ్యమైన గోనె సంచులను అం దుబాటులో ఉంచామన్నారు.

పీజీఆర్ఎస్‌లో భూ సమస్యలపై అర్జీలు


అర్జీలు సమర్పిస్తున్న దరఖాస్తుదారులు

కొయ్యలగూడెం: తహసీల్దార్ కార్యాలయంలో మం గళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకో సం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజవరం రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 219/2, 219/1లకు సంబంధించి 2.80 ఎకరాలు, సర్వే నెం బర్ 378/2లో 1.5 ఎకరాల భూమి 378/2 లో 0.30 ఎకరాల భూమి తమకు పూర్వార్జితంగా సం క్రమించి ఉన్నట్లు రికార్డులు తహసీల్దార్‌కు సమర్పి ంచారు. ఆ భూములను అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి అనుభవిస్తూ తమపై రెవెన్యూ అధికారులకు, పోలీసులకు తప్పుడు ఫిర్యాదులు చేశారన్నారు. కాగా వీటిపై విచారించి, దర్యాప్తు చేస్తామని ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. చీకట్ల గంగరాజు, మంగమూరి వెం కటేశ్వరరావు సాధనాల వెంకటేష్, మంగమూరి సూర్యారావు, మంగమూరి దుర్గారావు, మం గమూరి సూర్య రమేష్, మంగమూరి మురళి, అను వారు భూ వివాదాలు పరిష్కరించాల్సిందిగా దరఖాస్తులు సమర్పించిన వారిలో ఉన్నారు.

పల్లెల్లో ‘మద్యం’ కిక్కు


షాపుల్లో మద్యం బాటిళ్లు

చింతలపూడి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకొ చ్చిన మద్యం పాలసీతో నియోజకవర్గంలో మద్యం ఏరులై పారే అవకాశాలు కనిపిస్తున్నాయి. సోమవారం అధికారులు మద్యం షాపులకు లాటరీ విధానంలో షాపులను కేటాయించారు. వీటిలో ఎక్కువ శాతం షాపులు తెలుగు తమ్ముళ్లే దక్కించు కోగా మిగిలిన షాపులకు కొత్త ముఖాలు దర్శనమి స్తున్నాయి. చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని చింతలపూడి నగర పంచాయితీలో 2 షాపులు, మండలంలోని మిగిలిన గ్రామాల్లో 3 షాపులు, లిం గపాలెం మండలంలో 4 షాపులు, కామవరపుకోట మండలంలో 4 షాపులు , టినరసాపురం మండ లంలో 3 షాపులు కలిపి మొత్తం 16 షాపులకు 799 దరఖాస్తులు వచ్చాయి. అయితే ఈ సారి గతంలో సిండికేట్‌గా వ్యవహరించిన వారికి చుక్కెదురైందని తెలిసింది. ఈ సారి తెలంగాణ నుంచి ఇక్కడి షాపు లకు టెండర్లు వేసి కొందరు దక్కించుకున్నట్లు తెలి సింది. గతంలో టీడీపీ హయాంలో లిక్కర్ సిండికే ట్‌గా వ్యవహరించి మద్యం వ్యాపారం చేసిన టీడీ పీకి చెందిన వారు సుమారు 115 షాపులకు టెం డర్లు వేయగా 6 షాపులు మాత్రమే దక్కినట్లు ప్రచారం జరుగుతుంది. ఎలాగూ షాపులు తెలిచిన తరువాత అందరూ సిండికేట్ అవడం ఖాయం కాబట్టి మద్యం ఎమ్మార్పీ ధర కంటే ఎంత మేర అధికంగా రేట్లు పెంచుతారోనని మందుబాబులు ఇప్పటి నుంచే ఆందోళన చెందుతున్నారు. దీంతో మద్యం ఎమ్మార్పీ ధరకు అమ్మేలా ఎక్సైజ్, పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటారా లేక అధికార పార్టీ నేతలకు భయపడి చూసీ చూడనట్లు ఊరు కుంటారా అనేది వేచి చూడాలి.

బెల్ట్ షాపులకు పెరిగిన గిరాకీ

వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రభుత్వ మద్యం దుకా ణాలు ఏర్పాటు చేయడంతో సర్కిల్ పరిధిలో బెల్ట్ షాపులకు అవకాశం లేకుండా పోయింది. స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరోను ఏర్పాటు చేసి, విస్తృ తంగా దాడులు నిర్వహించడంతో బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడానికి వ్యాపారులు భయపడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మద్యం పాలసీని మార్చి ప్రైవేట్ షాపులకు పచ్చ జెండా ఊపడంతో ఊరూరా బెల్టు షాపులు నిర్వహించడానికి ఇటు తెలుగు తమ్ముళ్లు, గతంలో బెల్ట్‌షాపులు నిర్వహిం చిన వ్యాపారులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో బెల్ట్ షాపులు తమకే కేటాయించాలని టీడీపీ నేతలపై వత్తిడి తీసుకొస్తు న్నట్లు తెలిసింది. ఇదే గనుక జరిగితే ఈ ఐదేల్లు గ్రామాలు మద్యం మత్తులో జోగడం ఖాయం.

ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం


కలాంకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

కొయ్యలగూడెం: భారత రత్న అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం గవరవరంలో మాజీ సర్పంచ్ ఎస్ఆర్ఆర్ నరసింహరాజు, యూత్ నాయకుడు అమిరిశెట్టి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలాం 93వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. అదే విధంగా కుంతలగూడెం ఎంపీయూపీ స్కూల్‌లో హెచ్ఎం రాయపూడి వెంకటరమణ ఆధ్వ ర్యంలో విద్యార్థులు కలాం జయంతి నిర్వహించారు.

టి.నరసాపురం: కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అన్న అబ్దుల్ కలాం మాటలను నిజం చేసేలా విద్యార్థినీ విద్యార్థులు కృషి చేయాలని విజన్ పబ్లిక్ స్కూల్ హెచ్ఎం పురం శ్రీనివాస్ అన్నారు. టి.నరసాపురం విజన్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సులో చన, వరలక్ష్మి, ప్రియాంక, జ్యోతి, అనూష, ప్రశాం తి, రమ్యశ్రీ, నక్షత్ర, సుమలత, మధులత, విద్యా ర్థులు పాల్గొన్నారు.

ముగిసిన దసరా మహోత్సవాలు


నూకాలమ్మ ఆలయంలో గోపూజ నిర్వహిస్తున్న దృశ్యం


వేలంలో లడ్డూ దక్కించుకున్న భక్తులు

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మ ఆలయం లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అమ్మ వారికి ప్రాతఃకాల పూజలు, నిత్య పూజా కైంకర్యాలు, సాయం సంధ్య హారతి పూజలు, విశేష హారతి పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో గోపూజ అర్చక స్వాములు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. డాక్టర్ రాజాన మాట్లాడుతూ సర్వ దేవతా నిలయమైన ఆవుకు, దూడలకు గోపూజ నిర్వహించామని తెలిపారు.

లడ్డూ వేలం

విజయదుర్గమ్మ ఆలయంలో లడ్డూ వేలం నిర్వ హించారు. దసరా శరన్నవరాత్రి సందర్భంగా అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన లడ్డూను మంగళవారం వేలం నిర్వహించారు. జంగారెడ్డి గూడేనికి చెందిన సుతార్ అర్జున్‌కుమార్, సుతార్ గోవిందు కుమారులు రూ.11,116లకు లడ్డూను వేలంలో దక్కించుకున్నట్లు ఆలయ శాశ్వత కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భారీ మేళతాళముల నడుమ విజయదుర్గ అమ్మవారిని రథంలో పట్టణ పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు.

నేడు అన్నసమారాధన

పట్టణంలో వేంచేసిన గ్రామ దేవత శ్రీ గంగానమ్మ అమ్మవారి దసరా నవరాత్రులు ముగిసిన సంద ర్భంగా ఈ నెల 16వ తేదీ బుధవారం మధ్యాహ్నం 11 గంటల నుంచి భారీ అన్న సమారాధన నిర్వహి స్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఇఫ్టూ నాయకులు

జంగారెడ్డిగూడెం: భవన నిర్మాణ సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని ఉద్యోగ కార్మిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 18న విజయవాడలో నిర్వహించే రాష్ట్ర సద స్సును జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ప్రచురించిన కరపత్రాలను మంగళవారం ధర్మన్న స్మారక భవనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కేవీ రమణ మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా సమ స్యలను పక్కదారి పట్టించడం కోసం కులాలు, మతాలు రెచ్చగొడుతుందని రమణ విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు అనేక వాగ్దానాలు చేశా రని, దానిలో భాగంగా నిలుపుదల చేసిన భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని చెప్పా రని, ఆ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డివిజన్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బాలిన ధర్మరాజు, తీయల గణేష్, కోట శివకృష్ణ, వనపర్ల నవీన్, మల్లేశ్వరరావు, తది తరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటుకు 241 దరఖాస్తులు


తహసీల్దార్ స్లీవజోజి

జంగారెడ్డిగూడెం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కలకు సంబంధించి ఓటర్ల చేర్పులు మార్పులు గడువు మంగళవారంతో ముగిసినట్లు తహసీల్దార్ కె.స్లీవజోజి తెలిపారు. మంగళవారం ఆయన విలే కరులతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 243 దరఖాస్తులు అందగా, వీటిలో 2 దరఖాస్తులు తిర స్కరించామన్నారు. 241 దరఖాస్తులను ఆమోదిం చామన్నారు. ఉభయగోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 6 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంద న్నారు. గ్రాడ్యుయేట్స్ వారి ప్రొవిజనల్ సర్టిఫి కెట్, ఓటర్ ఐడీ, ఆధార్ కార్డు జిరాక్స్‌లను గెజి టెడ్ అధికారితో అటెస్టేషన్ చేసి దరఖాస్తులను తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో కార్యాలయంలో అందజేస్తే ఓటు నమోదు చేస్తా మన్నారు. అలాగే ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటి వరకు 9 దరఖాస్తులు అందాయని తెలిపారు.

త్వరలో ధాన్యం కొనుగోలు

వచ్చే వారంలో మండలంలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతాయని తహసీల్దార్ కె.స్లీవజోజి తెలిపారు. ఈ ఏడాది కొనుగోలు ప్రక్రియలో రైతులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిం ది. రైతులు వారు కోరు కున్న రైస్‌మిల్లుకు ధాన్యం తరలించే అవ కాశం కల్పించింది. రైతు ఏ రైస్‌మిల్లు సూచిస్తాడో ఆ రైస్‌మిల్‌ను మ్యాపింగ్ చేసి తరలిస్తామన్నారు. ఒకవేళ రైతుల వద్ద ట్రాక్టర్లు ఉండి వారు తరలిం చాలనుకుంటే రైతు సేవా కేంద్రాల ద్వారా ట్రాక్ట ర్‌ను సదరు రైస్‌మిల్లులకు మ్యాప్ చేస్తామ న్నారు. ఈ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి రూ.2320, కామన్ రకానికి రూ.2300 నిర్ణయించిందన్నారు. ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కావున రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చేట ప్పుడు సరిగా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, నిర్దే శించిన తేమశాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం


గుండుగొలను వద్ద కుంట గ్రామంలో కషాయం తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న గుజరాత్ బృందం

ఏలూరు రూరల్: జిల్లా రైతాంగం చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గుజరాత్ రాష్ట్రం ప్రతినిధులను అబ్బురపరిచిందని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి తాతారావు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం తీరు తెన్నులు, రైతుల ఆలోచనలు, పెట్టుబడి, రాబడి తదితర అంశాలను పరిశీలించేందుకు మంగళవారం గుజరాత్‌కు చెందిన అతాపీ ఫౌండేషన్ సభ్యులు నందిని శ్రీవా త్సవ, చంద్రిక అశోక్, నవీన్‌పటిధర్, కృష్ణసాహు, హార్పాల్, ప్రవీణ్ బికాడియా, బాబు ప్రజాపతితో పాటు ఉత్తాన్ ట్రస్ట్ ప్రతినిధులు హరిగోపన్ పటేల్, వశుంధర ఫౌండేషన్ సభ్యులు అజాద్ పగడా, దివ్యాన్ జిల్లాలో పర్య టించారని వెల్లడించారు. మొదట బృంద సభ్యులు ఏలూరు పరిసర వెంక టాపురంలో రైతు సాధికార సంస్థ సభ్యులు చేపట్టిన ప్రకృతి వ్యవసాయంతో చేపట్టిన వరి కాంపాక్ట్ బ్లాక్ పరిశీలించారని వివరించారు. అనంతరం దెందు లూరు నియోజకవర్గంలోని అమ్మపాలెంలో కొఠారు రంగయ్య సాగు చేస్తున్న ప్రకృతి సాగు పంటలు, గుండుగొలను వద్ద కుంట గ్రామంలో కషాయంతో జీవామృతాల తయారు వివరాలు, తడికలపూడిలో ఇంజనీర్ ప్రసాద్ పంట భూమిలో వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని పరిశీలించిన గుజరాత్ బృందం రైతు కృషిని కొనియాడారని తెలిపారు. మొత్తంగా గుజరాత్ బృందం ప్రకృతి వ్యవ సాయంలో జిల్లా రైతుల మెలకువలు, అనుభవాలను మెచ్చుకున్నారని వివరిం చారు. బృందం వెంట మెహబూబ్‌వలి, వెంకటేష్‌ప్రకాష్, శ్రీనివాస్, యమ యేను ఉన్నారన్నారు.